



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

ఎన్టీఆర్ కృష్ణా

గురువారం 19 ఫిబ్రవరి 2026



## నగరాభివృద్ధిని అడ్డుకున్న వైసీపీ కౌన్సిల్...

# త్వరలో పీడ విరగడ



- రాబోయే కొత్త కౌన్సిల్‌తో రోడ్లు, డ్రైనేజీలు, స్ట్రామ్ వాటర్ సమస్యలకు పరిష్కారం
- గురునానక్ కాలనీలో నూతన ఇన్‌ఫ్రారెడ్ రోడ్ రిపేరింగ్ మొబైల్ మిషన్ ప్రారంభం
- జెండా ఊపి మొబైల్ మిషన్ ను ప్రారంభించిన ఎంపీకేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

**విజయవాడ మేజర్ న్యూస్ :** గత ఐదు సంవత్సరాలుగా విజయవాడ నగర అభివృద్ధిని అడ్డుకున్న వి.ఎం.సి వైసిపి కౌన్సిల్ సమయం త్వరలో ముగియనుండటంతో నగరానికి పట్టిన చెద, పీడ విరగడ కానుందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. నగరపాలకసంస్థకు కేంద్ర 15వ ఆర్థిక సంఘం గ్రాంట్ ద్వారా రూ.1.48 కోట్ల వ్యయంతో అందుబాటులోకి వచ్చిన అత్యాధునిక ఇన్‌ఫ్రారెడ్ రోడ్ రిపేరింగ్ మొబైల్ మిషన్ ను బుధవారం గురునానక్ కాలనీలోని మెయిన్ రోడ్ లో ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, వి.ఎం.సి అధికారులు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆ మొబైల్ మిషన్ పని తీరును గమనించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఎన్క్యాప్ ద్వారా మిగతా 2లో...



# నిధులు కేటాయించండి

- గన్నవరం సామాజిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి చేయాలి
- ఒక ట్రామా సెంటర్‌ను ఏర్పాటు చేయాలి
- ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు

**గన్నవరం, ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్ :** గన్నవరం నియోజకవర్గ కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని అభివృద్ధి చేయాలని అలానే ఒక ట్రామా సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు శాసనసభలో ప్రభుత్వాన్ని కోరారు. ఈ ఆసుపత్రి అభివృద్ధి కోసం తాను ఇప్పటికే కోల్ ఇండియా, హెచ్ సి ఎల్ సంస్థల నుండి రూ.3 కోట్ల 90 లక్షల సిఎస్ఆర్ నిధులను సేకరించినట్లు ఆయన సభకు వివరించారు. నియోజకవర్గ పరిధిలో ప్రతి సంవత్సరం సగటున 125 రోడ్డు ప్రమాదాలు 2

# బహుళ ప్రయోజనాల సూక్ష్మ సేద్యం

- రాయితీపై బిందు, తుంపర సేద్య పరికరాలు
- అన్నదాతలు సద్వినియోగం చేసుకోవాలి
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్ :** సూక్ష్మ సేద్యంతో తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో పంటలు సాగుచేయడం, అధిక దిగుబడులు సాధించడం వంటి బహుళ ప్రయోజనాలు ఉంటాయని.. ఈ నేపథ్యంలో అన్నదాతలు ప్రభుత్వం అందిస్తున్న సూక్ష్మ సేద్య పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. కలెక్టర్ లక్ష్మీశ బుధవారం తిరువూరు ఆర్‌డీవో కె.మాధురి, అధికారులతో కలిసి ఎ.కొండూరు మండలం, రేపూడి గ్రామ పంట పొలాలను సందర్శించారు. సూక్ష్మ సేద్యం పథకం ద్వారా ప్రయోజనం పొందుతూ రైతు జి.విష్ణువర్ధన్‌రెడ్డి సాగుచేస్తున్న మొక్కజొన్న పంటను, పరికరాలను పరిశీలించారు. పథకం ప్రయోజనాలపై రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ వ్యవసాయ, ఉద్యాన పంటల సాగులో సాగునీటి యాజమాన్యం చాలా ప్రధానమైనదని సాగునీటి వనరుల సద్వినియోగంలో బిందు సేద్యం, తుంపర సేద్యం చాలా కీలకమైనవన్నారు. 2025-26లో 2,200 హెక్టార్లకు రాయితీపై బిందు, తుంపర సేద్య పరికరాలను అందించాలనే లక్ష్యంతో జిల్లాలో ఏపీ మైక్రో ఇరిగేషన్ పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నామన్నారు. ఈ లక్ష్యానికి మించి కూడా 3,500 హెక్టార్ల వరకు రైతులకు ప్రయోజనం కల్పించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఏడు కంపెనీల ద్వారా పరికరాలు అమర్చుతున్న వివరించారు. సాగునీరు, కరెంటు వినియోగంలో 50 శాతం పొదుపుతో పాటు ఉన్న నీటితో ఎక్కువ విస్తీర్ణానికి నీరు అందించడం సూక్ష్మ సేద్యంతో సాధ్యమవుతుందని భూసారానికి, భూ సమతుల్యతకు ఎలాంటి హానీ కలగకుండా సాగువ్యయంలో దాదాపు 40 శాతాన్ని ఈ విధానంతో ఆదా మిగతా 2లో



# నగరాభివృద్ధిని అడ్డుకున్న వైసీపీ కౌన్సిల్...త్వరలో పీడ విరగడ



(మొదటిపేజీ తరువాయి)

మంజూరైన ఈ మిషన్‌ను నగర రోడ్ల అభివృద్ధి, కాలుష్య నియంత్రణలో విస్తృతంగా వినియోగించనున్నట్లు తెలిపారు. ఇక నగరాభివృద్ధికి సంబంధించి ఏ ప్రతిపాదన వచ్చినా వైసిపి కౌన్సిల్ తిరస్కరిస్తోందన్నారు. గత ఐదేళ్లుగా వి.ఎం.సి కౌన్సిల్ లో టిడిపి నాయకులు, కార్పొరేటర్లు ఎన్నో ఇబ్బందులు పడ్డారని తెలిపారు. ప్రజలకు మేలు చేసే ప్రాజెక్టులు రాజకీయ కారణాలతో నిలిచిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నగరంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ ప్రాజెక్టు కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.600 కోట్ల నిధులు కేటాయిస్తే...ఆ ప్రతిపాదనను కూడా వైసిపి కౌన్సిల్ రిజెక్ట్ చేసిందన్నారు....నగర అభివృద్ధికి అడ్డుగా వున్న ఈ వైసిపి కౌన్సిల్ సమయం దగ్గర పడటంతో, త్వరలో రద్దు కానుందన్నారు. రాబోయే కొత్త కౌన్సిల్‌తో పాటు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో రోడ్లు, డ్రైనేజీలు, స్ట్రామ్ వాటర్ వ్యవస్థలను సమగ్రంగా అభివృద్ధి చేస్తామని ఎంపీ కేశినేని శివనాథ్ స్పష్టం చేశారు. విజయవాడను అమరావతి ప్రాంతంలో మోడల్ నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. ఇక ఎన్‌క్యాప్ ద్వారా మంజూరైన ఇన్‌ఫ్రారెడ్ రోడ్ రిపేరింగ్ మొబైల్ మిషన్ ను నగర రోడ్ల అభివృద్ధి, కాలుష్య నియంత్రణలో విస్తృతంగా వినియోగించనున్నట్లు ఎంపీ కేశినేని శివనాథ్ పేర్కొన్నారు. నగరంలోని రోడ్లపై ఉన్న గుంతలు, ఎత్తుపల్లాలను అతి తక్కువ సమయంలో సరిచేసే సామర్థ్యం ఉండటం ఈ మిషన్ ప్రత్యేకత అని తెలిపారు. సాంప్రదాయ పద్ధతుల్లో తారును అధిక ఉష్ణోగ్రతకు కాల్చి రోడ్డు వేయాల్సి ఉండగా, ఈ ఇన్‌ఫ్రారెడ్ మిషన్‌లో అలాంటి కాలుష్యకర ప్రక్రియ అవసరం లేకుండా, పాత తారును అదే ఉష్ణోగ్రతలో రీసైక్లింగ్ చేసి కొత్త తారుతో సమానంగా ఉపయోగించుకోవచ్చునని, దీంతో 98 శాతం వరకు కార్బన్ ఉద్గారాలు తగ్గుతాయని తెలిపారు. ప్రస్తుతం నగరానికి రూ.25 కోట్ల గ్రాంట్ మంజూరైనప్పటికీ, మొత్తం రూ.32 కోట్ల వరకు గ్రాంట్ కోసం ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. త్వరలోనే పూర్తి స్థాయిలో రూ.32 కోట్ల గ్రాంట్‌కు అవసరమైన యంత్ర సామగ్రి విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌కు అందుతుందని ఎన్‌క్యాప్ అధికారులు హామీ ఇచ్చినట్లు చెప్పారు. ఇలాంటి ఆధునిక యంత్రాలు మరిన్ని నగరానికి రావాలని, తద్వారా రోడ్ల పరిస్థితి మెరుగుపడి పారిశుద్ధ్యం, కాలుష్య నియంత్రణ సాధ్యమవుతుందని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా గ్రీన్ డెవలప్‌మెంట్ మిషన్లను ప్రోత్సహిస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కేంద్ర ప్రభుత్వ నిధులను సమర్థంగా ఉపయోగించుకుని రాష్ట్ర ప్రజలకు అవసరమైన కార్యక్రమాలు అమలు చేయడంలో అనుభవం కలిగిన నాయకుడు సీఎం నారా చంద్రబాబు నాయుడు అంటూ ప్రశంసించారు. ఎన్‌క్యాప్ ద్వారా రూ.1.48 కోట్ల విలువైన అత్యాధునిక పాత్‌హోల్ రిపేర్ మిషన్ వీఎంసీకి ఉచితంగా



అందించడం జరిగిందని తెలిపారు. ఈ మిషన్ ద్వారా నగరంలోని ఎక్కడైనా గుంతలు ఏర్పడితే, కేవలం ఒకరు లేదా ఇద్దరు సిబ్బందితోనే అతి తక్కువ సమయంలో గోతులను పూడ్చవచ్చని, ఇన్‌ఫ్రారెడ్ రేడియేషన్ టెక్నాలజీ ద్వారా ఎలాంటి పొల్యూషన్ లేకుండా రోడ్ల మరమ్మత్తులు చేయవచ్చని వివరించారు. ఈ విధానం పూర్తిగా నూతనమైన మార్పులకు నిదర్శనమని, గ్రీన్ టెక్నాలజీ ద్వారా నగరాల్లో కాలుష్యాన్ని నియంత్రించడమే కేంద్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ఇలాంటి ఆధునిక యంత్రాలు మరిన్ని వీఎంసీకి రాబోతున్నాయని, భవిష్యత్తులో విజయవాడలో చిన్న గుంత పడినా 15 నిమిషాల్లోనే మరమ్మత్తు జరిగేలా వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దేవినేని అపర్ణ, చెన్నుపాటి ఉషారాణి, ముమ్మనేని ప్రసాద్, టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరుచూరి ప్రసాద్, టి.ఎన్.ఎస్.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చరణ్ సాయి, అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్) డాక్టర్ డి.చంద్రశేఖర్, చీఫ్ ఇంజనీర్ ఇంచార్జ్ పి.సత్యకుమారి, సూపరిండెంటింగ్ ఇంజనీర్ (వర్క్స్) వి.చంద్రశేఖర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.సామ్రాజ్యం, డిప్యూటీ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు లతో పాటు ఎన్.డి.యే కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# నిధులు కేటాయించండి

(మొదటిపేజీ తరువాయి)

జరుగుతున్నాయని, బాధితులకు తక్షణ ప్రాథమిక చికిత్స అందించడానికి వీలుగా ప్రస్తుతం ఉన్న 30 పడకల ఆసుపత్రిని 50 పడకలకు అప్‌గ్రేడ్ చేయాలని ఆయన కోరారు. గన్నవరంలో అంతర్జాతీయ విమానాశ్రయం ఉన్నందున, విమాన ప్రయాణికులకు ఏదైనా ప్రమాదం జరిగినా, అనారోగ్య సమస్యలు తలెత్తినా తక్షణమే చికిత్స అందించే సౌకర్యం ఉండాలని, ప్రస్తుతం వారు విజయవాడ వరకు వెళ్లాల్సి వస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాను సొంతంగా సిఎస్ఆర్ నిధులు సేకరించిన నేపథ్యంలో, ఆసుపత్రిలోని మిగిలిన అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వం తగిన నిధులు కేటాయించాలని సంబంధిత మంత్రిని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు విజ్ఞప్తి చేశారు.

## బహుళ ప్రయోజనాల సూక్ష్మ సేద్యం



(మొదటిపేజీ తరువాయి)

చేసుకోవచ్చన్నారు. మామిడి, జామ, నిమ్మ, అరటి, బొప్పాయి, కొబ్బరి వంటి పంటలతో పాటు కూరగాయలు, పూల తోటలకు కూడా సూక్ష్మ సేద్యం బాగుంటుందన్నారు. సూక్ష్మ సేద్యం వల్ల ఎకరా మొక్కజొన్నకు దాదాపు ఏడు క్వింటాళ్ల మేర అదనపు దిగుబడి వస్తుందన్నారు. ఆయిల్‌పామ్‌లో అంతరపంటగా మొక్కజొన్న సాగుకు ప్రయోజనకారిగా ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో రైతు సేవా కేంద్రాలు, ఏపీ ఎంఐపీ కార్యాలయం ద్వారా వివరాలు పొంది, రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అవసరం మేరకు శిక్షణ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నామని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. వ్యవసాయ, ఉద్యాన రంగాల స్థూల జోడింపు విలువ (జీవీఏ)లో వృద్ధికి సూక్ష్మ సేద్యం విధానాలు కూడా ఉపయోగపడతాయని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. ఏపీ ఎంఐపీ పీడీ పి.ఎం.సుభాని, ఉద్యానశాఖ అధికారి నరేంద్ర కుమార్, వ్యవసాయ శాఖ ఏడీ రంగారావు, సూక్ష్మ సేద్య పథకం జిల్లా కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా ఎంటర్‌ప్రెన్యూర్స్‌కు ఊతం కామన్ ఫెసిలిటీ సెంటర్ల ఏర్పాటు

**విజయవాడ మేజర్ న్యూస్ :** స్వయం ఉపాధి కోసం కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఎన్.ఐ.ఆర్.డిలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ పొందిన మహిళలు స్వయం ఉపాధితో పారిశ్రామిక వేత్తలుగా మారి ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో కామన్ ఫెసిలిటీ సెంటర్లు (జఖీజం) ఏర్పాటు చేయనున్నట్లు విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. అలాగే మార్కెటింగ్ పరంగా కూడా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం, ఎన్టీఆర్ భవన్ లో బుధవారం ఎంపీ కేశినేని శివనాథ్ మిల్లెట్స్, గార్మెంట్స్ అండ్ లెదర్, నాచురల్ ఫార్మింగ్ , తేనె తయారీ, జ్యూట్ అండ్ కాటన్ బ్యాగ్స్ హెర్బల్ ప్రొడక్ట్స్ తయారీ పై శిక్షణ పొందిన ఏడు గ్రూపుల మహిళలతో గ్రూపుల వారీ గా విడివిడిగా సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా పిడి డి.ఆర్.డి.ఎ నాంచారయ్య కూడా పాల్గొన్నారు. మహిళలు తాము తయారు చేసిన వస్తువులను ఎంపీ కేశినేని శివనాథ్ కి చూపించారు. ఆ వస్తువుల నాణ్యత, భద్రత ల కోసం తీసుకున్న జాగ్రత్తల గురించి ఎంపీ కేశినేని శివనాథ్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శిక్షణ పొందిన మహిళలు తమకి రా మెటీరియల్ కొనుగోలు విషయంలో, మార్కెటింగ్ పరంగా, అధిక సంఖ్యలో వస్తువుల ఉత్పత్తికి తయారీ కోసం మెషినరీ పరంగా సహకారం అందించాలని ఎంపీ కేశినేని శివనాథ్ ను కోరారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ శిక్షణ పొంది వస్తువులు తయారు చేస్తున్న మహిళలకు మరింతగా ప్రోత్సహకం అందించే విధంగా తాము చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. . ఒకే రకమైన వస్తువులు తయారు చేసే వారందరికీ ఉపయోగపడే విధంగా కామన్ పెసిలిటీ సెంటర్స్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ కామన్ ఫెసిలిటీ సెంటర్స్ ను ఏర్పాటు చేయటానికి వేగవంతంగా చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. అలాగే తయారు చేసిన వస్తువులకు మార్కెటింగ్ కల్పించే విధంగా..వారు ఆర్థికంగా మరింత ఉన్నత స్థానంలో వుండే విధంగా



కావాల్సిన సహాయ సహకారాలు అందించటానికైనా ముందు వుంటామని తెలిపారు. ఇంటి ఒక ఎంటర్ ప్రెన్యూర్ వుండాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయాన్ని స్ఫూర్తిగా తీసుకుని మహిళలను ఎంటర్ ప్రెన్యూర్స్ గా తీర్చిదిద్దేందుకు కేశినేని ఫౌండేషన్ ద్వారా ఎన్.ఐ.ఆర్.డి లో పలు విభాగాల్లో శిక్షణ ఇప్పించటం జరిగిందన్నారు. అనంతరం ఎన్టీఆర్ జిల్లా పిడి డి.ఆర్.డి.ఎ నాంచారయ్య మాట్లాడుతూ మిల్లెట్స్, గార్మెంట్స్ అండ్ లెదర్, నాచురల్ ఫార్మింగ్ , తేనె తయారీ, జ్యూట్ అండ్ కాటన్ బ్యాగ్స్ హెర్బల్ ప్రొడక్ట్స్ గ్రూపులకు నాణ్యమైన రా మెటీరియల్ ఎక్కడ దొరుకుతుందనే అంశాలపై అవగాహన కల్పించారు. . అలాగే వస్తువుల తయారీ చేసే క్రమంలో, వాటిని మార్కెటింగ్ చేసే సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా, సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఎంపీ కేశినేని శివనాథ్ అందించే సహాయంతో పారిశ్రామిక వేత్తలుగా రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా ఎన్.ఐ.ఆర్.డి రూరల్ కో ఆర్డినేటర్ సొంగా సంజయ్ వర్మ, న్టీఆర్ జిల్లా ఎన్.ఐ.ఆర్.డి అర్బన్ కో ఆర్డినేటర్ వల్లభనేని నరసింహాచౌదరి, ఎన్టీఆర్ జిల్లా సమైక్య అధ్యక్షురాలు కందుల కల్పన, విజయవాడ రూరల్ సమైక్య అధ్యక్షురాలు సుహాసిని లతో పాటు తదితరులు పాల్గొన్నారు

# మైనారిటీల పక్షపాతి బొండా ఉమా



**విజయవాడ సెంట్రల్, మేజర్ న్యూస్ :** పవిత్ర రంజాన్ మాసం 19 నుండి ప్రారంభం కానున్న సందర్భంగా సెంట్రల్ నియోజ కవర్గానికి చెందిన మైనారిటీ నాయకులు అందరూ కలిసి ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావుని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. రంజాన్ మాసం సందర్భంగా సెంట్రల్ నియోజకవర్గ పరిధిలో ఉన్న అన్ని మసీదుల వద్ద కాలువలు పూడికలు తొలగించి, గడ్డి, పిచ్చి మొక్కలు పూర్తిగా తొలగించి, మసీదు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా ఇఫ్తార్ తరువాత పేరుకుపోయే చెత్తను వెంటనే తొలగించి, బ్లీచింగ్ చల్లి ఎప్పటికప్పుడు శానిటేషన్ నిర్వహించేలా సంబంధిత అధికా రులకు ఆదేశాలు ఇవ్వవలసిందిగా కోరారు. మైనారిటీల సమస్యలపై ఎప్పుడూ ముందుండే నాయకుడైన బొండా ఉమా వినతిని స్వీకరించిన వెంటనే స్పందిస్తూ సంబంధిత అధికారులకు ఫోన్ చేసి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రంజాన్ నెల మొత్తం ప్రత్యేక శానిటేషన్ చర్యలు చేపట్టి, నమాజులకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని మసీదుల పరిసరాలను శుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. మైనారిటీల సంక్షేమమే తన లక్ష్యమని మరోసారి నిరూపించిన బొండా ఉమాపై మైనారిటీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. “మైనారిటీల పెద్దన్న మైనారిటీల పక్షపాతి బొండా ఉమా గారే” అంటూ ప్రశంసలు కురిపించారు.

# మహిళా ఉద్యోగుల్లో మనోధైర్యానికి భరోసానిస్తాం



## వారి సమస్యల పరిష్కారానికే ప్రథమ ప్రాధాన్యత

## ఏపీ ఎన్‌జీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఎ.విద్యాసాగర్

**విజయవాడ, ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వంలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులకు మనోధైర్యం సడలకుండా భరోసా కల్పించడంతో పాటు వారి సమస్యల పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తామని ఏపీ ఎన్జీజీవో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎ. విద్యాసాగర్ తెలిపారు. మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏపీ ఎన్జీజీవో అసోసియేషన్ రాష్ట్ర మహిళా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహిళా దినోత్సవ ప్రత్యేక కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాన్ని బుధవారం ఎన్జీవో హోంలో విద్యాసాగర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యాసాగర్ మాట్లాడుతూ, మహిళలు లేనిదే సమాజానికి మనుగడ లేదని అన్నారు. మహిళా ఉద్యోగుల కృషి, నాయకత్వం, ప్రతిభ రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం, మహిళా సాధికారతను ప్రోత్సహించడం, సురక్షితమైన పని వాతావరణం కల్పించడం అసోసియేషన్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారాన్నే తమ ప్రథమ కర్తవ్యంగా భావిస్తున్నామని చెప్పారు. మహిళా ఉద్యోగులకు సంబంధించిన చైల్డ్ కేర్ లీవ్‌పై ఉన్న వయోపరిమితిని తొలగించి అర్హులైన ఉద్యోగులకు వర్తింపజేసేలా ఉత్తర్వులు జారీ చేయించామని తెలిపారు. అలాగే మెడికల్ విభాగంలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులకు ఐదు రోజుల క్యాజువల్ లీవ్ వర్తింపజేసేలా కృషి చేసినట్లు పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని ఏపీ ఎన్జీవో అసోసియేషన్ మహిళా విభాగం ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించి మహిళా ఉద్యోగులను చైతన్యవంతులను చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా విభాగం చైర్‌పర్సన్ వి.నిర్మలా కుమారి మాట్లాడుతూ, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో మహిళా దినోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా మార్చి 4, 5, 6 తేదీలలో మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. మార్చి 4వ తేదీన ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో క్రీడా పోటీలు, 5వ తేదీన దండమూడి రాజగోపాల్ ఇండోర్ స్టేడియంలో క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. 6వ తేదీన గాంధీనగర్‌లోని ఎన్జీవో హోంలో పాటలు, నృత్య పోటీలు నిర్వహించి విజేతలను ఎంపిక చేస్తామని చెప్పారు. మార్చి 9వ తేదీన రాష్ట్ర స్థాయి మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి మహిళలను సన్మానించడం తో పాటు విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేయడానికి ఏర్పాట్లు చేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్జీవో ప్రధాన కార్యదర్శి డి.వి. రమణ, రాష్ట్ర మహిళా విభాగం కార్యవర్గ సభ్యులు పి.మాధవి, కె.శివలీల, కె. సరస్వతి, ఎస్. దీప్తి, బి. శాంతిశ్రీ, పి. సురేఖ, తులసి రత్నం, బి.హెచ్. నాగమల్లేశ్వరి, బి. విజయశ్రీ, సి.హెచ్. శ్రీదేవి, బి. శ్వేత తదితరులు పాల్గొన్నారు.

# రైతుల భాగస్వామ్యంతో సజావుగా నడుస్తున్న రీ సర్వే





**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** జిల్లాలో రీ సర్వే కార్యక్రమం రైతుల భాగస్వామ్యంతో వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా సజావుగా నడుస్తోందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ పమిడిముక్కల మండలం తాడంకి గ్రామంలో పర్యటించి గ్రామ సచివాలయాన్ని సందర్శించారు. రీ సర్వే కార్యక్రమానికి సంబంధించిన రికార్డులను పరిశీలించి సర్వేయర్లతో రీ సర్వే ఎలా చేశారు, ఏమైనా సమస్యలు వచ్చాయా, తేడాలు ఉంటే ఏం చేశారు అని వివరాలు అడిగి తెలుసుకుని వారికి దిశా నిర్దేశం చేశారు. అనంతరం గ్రామంలో పొలాలను సందర్శించి రైతులతో ముఖాముఖి మాట్లాడి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా, ముందుగా నోటీసులు పంపారా లేదా అని విచారించారు. రైతుల భూములకు సంబంధించిన సర్వే రేఖా చిత్రపటాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ జిల్లాలో రీ సర్వే కార్యక్రమం క్షేత్రస్థాయిలో ఎలా జరుగుతుందో పరిశీలించేందుకు గ్రామాల్లో పర్యటిస్తున్నామన్నారు. నిజంగా రైతుకు భూమిపైన సరిహద్దులు పెట్టక ముందు వాళ్లకు నోటీసులు అందజేశారా లేదా అని విచారిస్తున్నామ న్నారు. రైతులందరికీ సమాచారం ముందుగా ఉందని వారి సమక్షంలోనే సర్వే జరుగుతోందని రైతులు సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. అంతేకాకుండా భూముల విస్తీర్ణంలో ఎక్కడైనా ఏమైనా తేడా ఉంటే ఎలా పరిష్కరించాలో కూడా సరైన మార్గ నిర్దేశం కూడా చేశామన్నారు. రైతుల భాగస్వామ్యంతోనే ఎటువంటి ఇబ్బంది లేకుండా సజావుగా రీ సర్వే జరపాలని అధికారులందరిని ఆదేశించామన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసిల్దారు నవీన్ కుమార్, సర్వేయర్లు, సచివాలయ సిబ్బంది, పలువురు రైతులు పలువురు పాల్గొన్నారు.

## అర్చకుల భూములకు కూడా విశిష్ట గుర్తింపు కార్డులు ఇవ్వాలి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఆలయ భూములు అనుభవిస్తున్న అర్చకులకు సైతం విశిష్ట గుర్తింపు కార్డులు జారీ చేయాలని రాష్ట్ర శ్రీ వైఖానస సంఘం నాయకులు మేడూరి శ్రీనివాసమూర్తి గురువారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పరంగా రైతులకు అందే పథకాలు అర్చకులకు కూడా అందించాల్సి ఉందని, భూములు సాగు చేసుకుంటూ స్వామివార్లకు సేవలు చేస్తున్న అర్చకులకు విశిష్ట గుర్తింపు లేకపోవడంతో అనేక ప్రభుత్వ పథకాలకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనుభవదారులుగా ఆలయాల అర్చకులు ధ్రువీకరణ పత్రాలు జారీ చేసినప్పటికీ రెవెన్యూ అధికారులు గుర్తించక గుర్తింపు కార్డు జారీకి నిరాకరిస్తున్నారని, ఈ కారణంగా అర్చకులు తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇకనైనా తక్షణమే ఆలయ భూములు అనుభవదారులకు విశిష్ట గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఆయన కోరారు.

## తీవ్రంగా గాయపరిచిన కేసులో నిందితునికి 4 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, జరిమానా

**విజయవాడ మేజర్ న్యూస్ :** ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమీషనరేట్ పరిధిలోని కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలో అంబాపురం ఏరియాలో జరిగిన ఘటన కేసులో నిందితుడైన విజయవాడ రూరల్, అంబాపురం గ్రామానికి చెందిన కొక్కిలిగడ్డ జీవరత్నం (76) పై నేరం ఋజువైనందున, ది.18.02.2026వ తేదీన చీఫ్ జుడిషియల్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జ్ బి. రాధా రాణి నిందితునికి నాలుగు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ. 15,000ల జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.విజయవాడ అమాబాపురం ఏరియాకు చెందిన ఫిర్యాదితో స్థల విషయంలో గొడవ పడిన కొక్కిలిగడ్డ జీవరత్నం,పెద్దల సమక్షంలో రాజీ పడిన ఫిర్యాది కుటుంబం, ముద్దాయి కుటుంబం. ఈ క్రమంలో ది.10.10.2019న ఇంటి సమీపంలో బట్టలు ఉతుక్కునే సమయంలో పాత గొడవలను మనస్సులో పెట్టుకుని వెనుకనుండి వచ్చి తలపై వెదురు కర్రతో దాడి చేసిన కొక్కిలిగడ్డ జీవరత్నం. ఈ దర్యాప్తులో బాగంగా నింధితుడు కొక్కిలిగడ్డ జీవరత్నంను ది.12.10. 2019తేదీన అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరిచిన కొత్తపేట పోలీసులు. ప్రాసిక్యూషన్ తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ వై. శివ ప్రసాద్,సి.యమ్. ఎస్. ఇనస్పెక్టర్ పి.జగదీశ్వరరావు, ప్రస్తు త కొత్తపేట ఇన్స్పెక్టర్ చిన్న కొండల రావు,, సి.ఎం.ఎస్. సిబ్బంది పర్యవేక్షణలో 06 మంది సాక్షులను విచారించడం జరిగింది.

## ఉద్యోగికి పదోన్నతి మరింత బాధ్యతను పెంచుతుంది



**పెదపారుపూడి మేజర్ న్యూస్:** ఉద్యోగ జీవితంలో పదోన్నతి మరింత బాధ్యతను పెంచుతుందని వేగవంతంగా నాణ్యతగా పనిచేస్తే ఉన్నతాధికారుల గుర్తింపు లభిస్తుందని పెదపారుపూడి ఎంపిపి గోగం సురేష్ పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ జె.విమాదేవి అధ్యక్షతన జరిగిన ఉద్యోగుల అభినందన సభలో ఆయన ముఖ్యఅతిథి గా పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో జూనియర్ సహాయకునిగా పనిచేస్తూ సీనియర్ సహాయకునిగా పదోన్నతి అందుకుని గుడ్లవల్లేరు కు బదిలీ అయిన స్వరూప్ కుమార్, మండలంలో నూరు శాతం ఇంటిపన్నులు వసూళ్లు పూర్తి చేసిన పంచాయతీ అభివృద్ధి అధికారులు విజయ్ కుమార్, చైతన్య శ్రీనివాసరావు, పుల్లారావు, కృష్ణ వేణి, కిరణ్ కుమార్ లను ఈ సందర్భంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ వంగా శ్రీనివాస్(వంశీ), కార్యాలయ ఏవో విజయ్ కుమార్, డిప్యూటీ ఎంపీడీఓ పి.పూర్ణ చంద్రరావు, సీనియర్ సహాయకురాలు మెహరున్నీసా బేగం, సీనియర్ పిడిఓ భట్రాజు కోటయ్య, మండలంలోని పిడిఓ లు పాల్గొన్నారు.

## గెస్ట్ లెక్చరర్ల పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

**మొవ్వ మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన మొవ్వ వి.ఎస్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ,పీజీ కళాశాలలో కామర్స్ విభాగములో ఎంకామ్ పీజీ కోర్సులలో గెస్ట్ లెక్చరర్స్ నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.మాధవి బుధవారం తెలిపారు. ఈనెల 19వతేదీన ఉదయం 11 గంటలకు కళాశాలలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని దరఖాస్తు చేసుకునేఅభ్యర్థులు పీజీలో 55% మార్కులతో పాటు, యూజీసీ నెట్, సెట్, పి.హెచ్.డి. అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని ఆసక్తిగల అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో నేరుగా 19వతేదీన కళాశాలలో నిర్వహించే ఇంటర్వ్యూకు హాజరు కావాలని తెలిపారు. మరిన్నివివరాల కొరకు కళాశాల పని చేయు సమయాల్లో సంప్రదించాలని ప్రిన్సిపాల్ డాక్టర్ మాధవి కోరారు.

## రహదారి భద్రతపై వాహనదారులకు అవగాహన



**పామర్రు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని జుజ్జవరం గ్రామం వద్ద పామర్రు పోలీసులు వాహనదారులకు రహదారి భద్రత పై అవగాహనను కల్పించారు. బుధవారం సాయంత్రం ఎస్ఐ విజయభాస్కర్ సిబ్బందితో కలిసి జాతీయ రహదారిపై వాహనదారులను ఆపి వారికి హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే మద్యం సేవించి వాహనం నడపడం వల్ల జరిగే నష్టాలు, ద్విచక్ర వాహనంపై ముగ్గురు ప్రయాణించటం వల్ల జరిగే ప్రమాదాలు, వేగనియంత్రణ వంటి అంశాలపై సూచనలు, సలహాలను అందించారు. అలాగే లైసెన్స్ లేకుండా ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనం నడపరాదని తదితర విషయాలను వివరిస్తూ ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాలని విజ్ఞప్తి చేశారు.

## కృత్రిమ మేధస్సు (ఏఐ) పై వర్క్ షాప్



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా ప్రతి విద్యార్థి కృత్రిమ మేధస్సు అవగాహన కలిగి ఉండాలని శ్రీ విజ్ఞాన విహార పాఠశాల ప్రిన్సిపల్ కాశీభట్ల నాగ సూర్య తేజ అన్నారు. బుధవారం స్థానిక విజ్ఞాన విహార పాఠశాలలో ఎన్ ఈ పి 2020 కింద స్కిల్జా, అడోబ్ సహకారంతో ఏఐపై వర్క్ షాప్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు నేటి విద్యార్థులకు అవసరమైన నైపుణ్యం అన్నారు. భవిష్యత్ విద్యార్థుల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ఈ వర్క్ షాప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్కిల్జా నుండి వచ్చిన శిక్షకుడు సుహాస్ విఠల్ విద్యార్థులకు అర్థమయ్యే విధంగా కృత్రిమ మేధస్సు విధానాన్ని వివరిస్తూ ఏఐ టెక్నాలజీ గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో ఏఐ ఆధారిత వృత్తి శిక్షణను ప్రవేశపెట్టిన మొదటి పాఠశాల విజ్ఞాన విహార అని చెప్పారు. ఈ వర్క్ షాప్ లో పాల్గొన్న విద్యార్థులకు త్వరలో మెరిట్ సర్టిఫికెట్లు కూడా అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలోని శిక్షణ పొందిన కంప్యూటర్ ఆపరేటర్లు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



## సహకార సంఘాల ఉద్యోగులు నిరసన

**మొవ్వ మేజర్ న్యూస్ :** మొవ్వ కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకు మొవ్వ బ్రాంచ్ పరిధిలోని ప్రాథమిక వ్యవసాయ సహకారపరపతి సంఘాల సిబ్బంది బుధ వారం బ్యాంకు వద్దనిరసనతో కూడిన నిరాహార దీక్ష నిర్వహించారు. తమ సమస్యల పరిష్కారం కోసం కొనసాగిస్తున్న నిరసన కార్యక్రమాలలో భాగం గా ఈనెల16 నుంచి సొసైటీలకు తాళాలు వేసి సమ్మె కొనసాగిస్తున్న సిబ్బం ది యూనియన్ పిలుపుమేరకు నిరసన కొనసాగించారు. సమ్మె గురువారం నుంచి మరింత ఉదృతం చేయడానికి స్వర్ణ హాల్ చేస్తున్నట్టు యూనియన్ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శీలం నారాయణరావు పాల్గొని మద్దతు తెలిపారు. అలాగే సహకార సంఘం ఉద్యోగుల సంఘం నాయకులు పింగళి వెంకటరమణ రావు, జొన్నలగడ్డ సత్యనారాయణ, వడ్డీ జగదీష్, ఏనుగు శ్రీనివాసరావు, రాజేష్ పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## పరిశుభ్రతే ఆరోగ్యానికి పునాది

### బాలికలకు పరిశుభ్రత కిట్ల పంపిణీ




**గన్నవరం, ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్ :** వ్యక్తిగత పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని భారతీయ రెడ్ క్రాస్ సంఘం గన్నవరం శాఖ చైర్మన్ చిన్ని మాధవి సూచించారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో వాలంటీర్ సేవలు అందిస్తున్న విద్యార్థినులకు రెడ్ క్రాస్ తరపున పరిశుభ్రత కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పరిశుభ్రతే మన ఆరోగ్యానికి మూలమని, చిన్నప్పటి నుంచే శుభ్రత అలవాట్లు అలవరుచుకుంటే భవిష్యత్తులో ఆరోగ్య సమస్యలు దూరంగా ఉంటాయని పేర్కొన్నారు. వైస్ చైర్మన్ వి. కృష్ణ మోహన్ మాట్లాడుతూ, విద్యార్థులు ప్రతిరోజూ యోగా, ధ్యానం చేయడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. ఆరోగ్యవంతమైన జీవనశైలికి పరిశుభ్రత, వ్యాయామం, క్రమశిక్షణ ఎంతో అవసరమని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పార్వతి, శారీరక విద్య ఉపాధ్యాయులు గీత, తాన్యా కుమారి, రెడ్ క్రాస్ సభ్యులు ఎం. విజయకుమార్, గన్నె వెంకట్రావు, మల్లిఖార్జున, ప్రిన్సిపాల్ రాయుడు, న్యాయవాది తాతారావు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది




**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** చల్లపల్లి వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పురిటిగడ్డ, యార్లగడ్డ గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. చల్లపల్లి ఏవో కె. మురళీకృష్ణ రైతులతో కలిసి క్షేత్ర సందర్శన చేశారు. మినుము పొలంలో మారుకా మచ్చల పురుగు (పూతలో పురుగు), బూడిద తెగులు ఉధృతిని గమనించి రైతులకు సూచనలు చేశారు. పూతలో పురుగు నివారణకు టెట్రానిల్ ప్రోల్ 100 ఎంఎల్ ఎకరాకు, బూడిద తెగులు నివారణకు టెబ్యుకొజనోల్ 200 మి.లీ ఎకరాకు లేదా హెక్సాకొనజోల్ 400 ఎంఎల్ చొప్పున పిచికారీ చేసుకోవాలని తెలిపారు. సాగుభూమి కలిగిన ప్రతి రైతు తప్పనిసరిగా రైతు విశిష్ట సంఖ్య నమోదు చేసుకోవాలనీ, వారిని మాత్రమే పిఎం కిసాన్ వంటి పథకాలకు పరిగణలోకి తీసుకోవటం జరుగుతుందని చెప్పారు. ప్రతి రైతుసేవాకేంద్రం నోటీసు బోర్డులో నమోదు చేసుకోని రైతుల జాబితాలను ప్రదర్శించటం జరిగిందనీ, రైతులు వెంటనే సం బంధిత వీఏఏను సంప్రదించాల్సిందిగా కోరారు. రైతులు సాగుచేసిన పంటల వివరాలను ఈ క్రాప్ బుకింగ్ నమోదు చేసుకోవాలని ఏవో మురళీకృష్ణ సూచించారు. ఈ కార్యక్రమంలో వీఏఏ సత్యదేవ్ రైతులు పాల్గొన్నారు.

# స్టేట్ టు బూత్, ప్రతి సమాచారం, లీడర్ టు క్యాడర్ పోస్టర్ విడుదల



## మై టీడీపీ యాప్ డౌన్లోడ్ చేసుకోండి

### ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు

**విజయవాడ రూరల్ మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ మై టీడీపీ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పిలుపునిచ్చారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో "స్టేట్ టు బూత్, ప్రతి సమాచారం, లీడర్ టు క్యాడర్" పోస్టర్‌ను ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ ఆలోచనలతో ప్రతి టీడీపీ కార్యకర్తకు ఉపయోగపడేలా ఈ యాప్ రూపొందించినట్టు చెప్పారు. కూటమి ప్రభుత్వ పథకాలు, పనులకు సంబంధించిన వివరాలు మొత్తం ఇందులోనే తెలుస్తాయని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి నుంచి బూత్ స్థాయి సమాచారం వరకూ ఇందులో అందుబాటులో ఉంటుందన్నారు. పార్టీకి, ప్రభుత్వానికి సంభందించిన తాజా వార్తలు, సమగ్ర సమాచారంతో "మై టీడీపీ" యాప్ మీ ముందుకు వచ్చిందన్నారు.

పార్టీకి సంబంధించి ప్రతి అప్డేట్‌ను ఇందులో మీరు పొందవచ్చు. అలాగే మీకు సంబంధించిన గ్రీవెన్స్‌ను ఈ యాప్ ద్వారా తెలియజేయవచ్చు. పార్టీ కొరకు మీరు చేసే ప్రతి పని, సోషల్ మీడియా ద్వారా గ్రౌండ్ లెవెల్‌లో మీ యాక్టివిటీస్ అన్ని ఈ యాప్ ద్వారా అధిష్టానానికి తెలుస్తుంది. కావున ప్రతి ఒక్క కార్యకర్త, తెలుగుదేశం పార్టీ మద్దతు దారులు అందరూ కింద ఇచ్చిన లింక్ ద్వారా మై టీడీపీ యాప్‌ను డౌన్ లోడ్ చేసుకోవాలని కోరారు. ప్రతి గ్రామ, మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయాల్లో ఈ పోస్టర్లను ప్రదర్శించాలన్నారు. కుటుంబ సాధికార సారథులు, బూత్ కన్వీనర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, యూనిట్ ఇంచార్జిలు, క్లస్టర్ ఇంఛార్జిలు, మండల పార్టీ అధ్యక్షులు, అనుబంధ విభాగాల ప్రతినిధులు ఈ యాప్‌ను తప్పనిసరిగా డౌన్లోడ్ చేసుకొనగలరు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం






**జి.కొండూరు మేజర్ న్యూస్ :** జి కొండూరు మండలం కుంటముక్కల గురుకుల పాఠశాలలో జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ వారు బాలికలకు బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారిని షేక్ రుక్సానా సుల్తానా బేగం మాట్లాడుతూ బాల వివాహ్ ముక్త్ భారత్ 100 రోజుల కార్యక్రమంలో భాగంగా బుధవారం ఇక్కడ బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నాము. నవంబర్ 26 నుండి మార్చి 8 వరకు అన్ని పాఠశాలు, కాలేజీలు, చర్చిలు, మసీదులు, దేవాలయాలలో బాల్య వివాహాలు గురించి అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుంది అని పేర్కొన్నారు. పౌష్టిక ఆహారం, రక్తహీనత, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి వివరించారు. పోక్సో, గర్భ లింగ నిర్ధారణ చట్టాలను గురించి వివరించారు. సీడీపీఓ పుష్పలత బాల్య వివాహాల ద్వారా వచ్చే నష్టాలు, సమస్యల గురించి వివరించారు. జిల్లా బాలల పరిరక్షణ అధికారి యమ్ రాజేశ్వరరావు మాట్లాడుతు జిల్లాలో మిషన్ వాత్సల్య స్కీం నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి వివరించారు. అదేవిధంగా బాలల హక్కులు గురించి వివరించారు. వాసవ్య మహిళ మండలి అధికారి హృదయ రాజు బాలలు ఎదుర్కొంటున్న సమస్యలు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బ్యూల, సూపెర్వైసోర్లు జిడ్డీ కటాక్షం, అన్నమ్మ అవుట్ రీచ్ వర్కర్లు ధనలక్ష్మి, రాణి, ఉపాధ్యాయలు, అంగనవాడి టీచర్ పాల్గొన్నారు.

# 21న శ్రీ కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

### నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ డీ.కె.బాలాజీ



**కృష్ణాజిల్లా స్టాఫ్ రిపోర్టర్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు గాను ది.21.02.2026 శనివారం ఉదయం 09:00 గంటలకు పెనమలూరు నియోజకవర్గం లోని తాడిగడప- పోరంకి 100 అడుగల రోడ్‌లో గల శ్రీ కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీ డి.కె.బాలాజీ తెలియజేశారు. ఈ జాబ్ మేళాలో కియా ఇండియా, ఎఫ్టానిక్స్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్, యాక్సిస్ బ్యాంక్, ముత్తూట్ ఫై నాన్స్ లిమిటెడ్, జోయాలు క్యాస్ ఇండియా లిమి టెడ్, హెటురో ల్యాబ్స్, టాటా ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, డామినీర్ ఇంటీరియర్స్, అస్ట్రాజెన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, భారత్ బ్యాంక్ హౌసింగ్ ఫైనా న్సియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, బిగ్ సి మొబైల్స్, బజాజ్ క్యాపిటల్, సంతోష్ ఆటోమోటా ర్స్ ప్రైవేట్ లిమిటెడ్, జస్ట్ డయల్ లిమిటెడ్, ఎబిసి పాండా సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వంటి 16కు పైగా ప్రముఖ కంపెనీల వారు పాల్గొంటున్నారని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డాక్టర్ పి.నరేష్ కుమార్ తెలిపారు. ఈ కంపెనీలలో గల ఉద్యోగాలకు టెన్త్, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ, బి.టెక్, పిజి పూర్తిచేసిన 18 నుండి 35 సం.ల లోపు యువత అర్హులని, ఎంపిక అయిన వారికి మంచి వేతనము, ఇతర సౌకర్యాలతో కూడిన ఉద్యోగ అవకాశాలు కలవని, ఫిబ్రవరి 21న నిర్వహించ బోయే జాబ్ మేళాకు హాజరయిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వ హించడం ద్వారా సదరు ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి , తగిన అర్హతలు గల అభ్యర్థులు ముందుగా https://naipunyam.ap.gov.in వెబ్సైట్‌లో తప్పనిసరిగా తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ కావడంతోపాటు, సదరు జాబ్ మేళాకు రెజ్యూమెలతో లేదా బయోడేటా ఫారంలతో పాటు ఆధార్, ఆధార్‌కు లింక్ అయిన ఫోన్ నంబర్, పాన్, సర్టిఫికెట్ల జిరాక్సు కాపీలతో రావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 7981368429, 8885159008, 9676708041 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.



## జేఈఈ మెయిన్స్‌లో సత్తా చాటిన రెడ్డిగూడెం వికాస్ విద్యార్థి

**రెడ్డిగూడెం, మేజర్ న్యూస్:** జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో స్థానిక వికాస్ కళాశాలకు చెందిన గుంజి ముత్తయ్య 87.34% సాధించి ప్రతిభను చూపాడు. ఓబులాపురం గ్రామానికి చెందిన ముత్తయ్య పేద కుటుంబంలో జన్మించినప్పటికీ జాతీయస్థాయి సాంకేతిక విద్యాసంస్థలలో సీటు సాధించాలనే లక్ష్యంతో పగలు కాలేజీలో క్లాసులు హాజరవుతూ రాత్రి సమయంలో ఆన్లైన్లో వేదాంతయాప్ ద్వారా క్లాసులకు హాజరై పట్టుదలతో కష్టపడి చదవడం ద్వారానే ఈ ఫలితాన్ని సాధించినట్లు తెలిపాడు, ఫలితాన్ని సాధించడానికి మార్గ నిర్దేశం చేసిన కళాశాల ప్రిన్సిపల్ డి శ్రీనివాసరావు, వికాస్ విద్యాసంస్థల చైర్మన్ ఎన్ నర్సిరెడ్డి, అధ్యాపకులు అభినందించారు.



## సీబీజీ ప్లాంటును పరిశీలించిన కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**పరిటాల/కంచికచర్ల, ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్ :** కంచికచర్ల మండలం, పరిటాలలో ఏర్పాటుచేస్తున్న రిలయన్స్ న్యూ ఎనర్జీ – కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీబీజీ) ప్లాంటును ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ బుధవారం సందర్శించారు. 30 ఎకరాల విస్తీర్ణంలోని ఈ ప్లాంటును త్వరలో గౌరవ ముఖ్యమంత్రి ప్రారంభించే అవకాశమున్నందున ప్లాంటులో జరుగుతున్న పనులను పరిశీలించారు. రోజుకు 22 టన్నుల సీబీజీ ఉత్పత్తి లక్ష్యంగా ప్లాంటును సిద్ధం చేస్తున్నట్లు ప్లాంటు సిబ్బంది వివరించారు. స్థానిక వ్యవసాయ వ్యర్థాలు, మునిసిపల్ ఘన వ్యర్థాలు వంటి వాటిని ఉపయోగించి పర్యావరణ హిత ఇంధనాన్ని ఉత్పత్తి చేసేందుకు ఇలాంటి ప్లాంటులు దోహదం చేస్తాయన్నారు. ఉపాధి అవకాశాలను విస్తృతం చేసేందుకు, రైతుల ఆదాయాన్ని పెంచేందుకు కూడా చేయూతనిస్తాయన్నారు. కర్బన ఉద్గారాలకు కళ్లెం వేయడంతో పాటు రాష్ట్రాన్ని క్లీన్ ఎనర్జీ హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం సీబీజీ ప్లాంట్లను పెద్దఎత్తున ప్రోత్సహిస్తోంది. కార్యక్రమంలో నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ, సంస్థ డీజీఎం శ్రీకాంత్, మేనేజర్ శ్రీచరణ్, అసిస్టెంట్ మేనేజర్ చిట్టిబాబు ఉన్నారు.

## డిసిల్టింగ్ పనులు నిరంతరాయంగా జరుగుతుండాలి



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగరంలో డిసిల్టింగ్ పనులు నిరంతరాయంగా జరుగుతుండాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. బుధవారం ఉదయం తన పర్యటనలో భాగంగా మధురానగర్, దేవీనగర్, బి ఆర్ టి ఎస్ రోడ్, సింగనగర్, కొత్త రాజరాజేశ్వరి పేట ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో డీసిల్టింగ్ పనులు నిరంతరాయంగా జరుగుతుండాలని, సైడ్ కాలువల్లో పూడికలు, సిల్ట్ కచ్చితంగా తొలగించాలని అన్నారు. కొత్త రాజరాజేశ్వరి పేటలో నిర్మాణం దశలో ఉన్న అవుట్‌ఫాల్ డ్రైన్ ను పరిశీలించారు, నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసి త్వరలో అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. మధుర నగర్ లోని రైల్వే అండర్ బ్రిడ్జి పనులను పరిశీలించి, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. తదుపరి అజిత్ సింగ్ నగర్లో గల అన్నా క్యాంటీన్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అక్కడికి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని, పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం ఉండరాదని, ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ కె. ప్రభుదాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎ. శ్రీనివాస్ రెడ్డి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ రాంబాబు, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ సిబ్బంది పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల నివారణ చర్యలు పాటించాలి




**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** అగ్ని ప్రమాదాల నివారణ చర్యలు ఖచ్చితంగా పాటించాలని విజయవాడ నగరపాలక సంస్థ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మాల్యాద్రి అన్నారు. కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు బుధవారం ఉదయం సుధా ఫెర్టిలిటీ సెంటర్, ఎంజి రోడ్ లో ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. సుధా ఫెర్టిలిటీ సెంటర్, ఎంజి రోడ్ లో క్షేత్రస్థాయిలో పరిశీలించి వారికి అగ్నిప్రమాదం జరగకుండా తీసుకోవాల్సిన నివారణ చర్యల సామాగ్రి ఉందా లేదా అని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వాటి వినియోగం తెలుసా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అగ్ని ప్రమాదం జరగకుండా తీసుకోవాల్సిన నివారణ జాగ్రత్తలపై వారికి అవగాహన కల్పించడమే కాకుండా వారిచే వారి పరికరాలను ఎలా ఉపయోగించాలో శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘంటసాల పోలీస్ స్టేషన్ సందర్శించిన ఏలూరు రేంజ్ ఐజి




### మండలంలో లా అండ్ ఆర్డర్ అదుపులో ఉందని సంతృప్తి చెందిన ఐ జి అశోక్ కుమార్

### గార్డ్ ఆఫ్ హానర్ తో స్వాగతం పలికిన ఘంటసాల పోలీస్ శాఖ

**ఘంటసాల, మేజర్ న్యూస్ :** ఘంటసాల పోలీస్ స్టేషన్ వార్షిక తనఖీల్లో భాగంగా ఏలూరు రేంజ్ ఐజి జీవిజి అశోక్ కుమార్ బుధవారం సందర్శించారు. కృష్ణాజిల్లా ఎస్పీ వి.విద్యా సాగర్ నాయుడు పూలమొక్క ఇచ్చి స్వాగతం పలుకగా హెడ్ కానిస్టేబుల్ వి.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘంటసాల పోలీస్ స్టేషన్ సిబ్బంది గార్డ్ ఆఫ్ హానర్ తో స్వాగతం పలికారు. పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఐజి అశోక్ కుమార్ మొక్కలు నాటారు. పోలీస్ స్టేషన్కు వచ్చిన ఎస్పీ విద్యా సాగర్ నాయుడుకు చల్లపల్లి సీఐ ఈశ్వరరావు, ఎస్ఐ చందన స్వాగతం పలికారు. ఐజి అశోక్ కుమార్ ను తహసీల్దార్ బి.విజయ కుమార్, ఎంపీడీఓ డి.సుబ్బారావు మర్యాద పూర్వకంగా కలిశారు ఐజి మాట్లాడుతూ మండలంలో లా అండ్ ఆర్డర్ అదుపులో ఉందని, రోడ్డు ప్రమాదాలు 54 బ్లాక్ స్పాట్లుగా గుర్తించామన్నారు. మండలంలో గత 3 సం" లో 2 చోట్ల ప్రమాదాలు జరిగాయన్నారు . జాతీయ రహదారిపై లంకపల్లి, జీలగలగండి వద్ద ప్రమాదాలు జరిగి 15 మంది మృతి చెందారని తెలిపారు. మూడు సంవత్సరాల లో 24 ప్రమాదాలు జరిగాయని తెలిపారు. రెండు స్పాట్లలో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటామన్నారు. .డిఎస్పీలు, సీఐలు, ఎస్ ఐలు నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. చిన్న పిల్లలు, యువతుల భద్రతకై తెలిపారు. శక్తి టీమ్ సభ్యులు టీవ్ టీజర్లపై ఓమ్ పెట్టి హెచ్చరికలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజా సంక్షేమానికి పోలీసు శాఖ పని చేస్తుందన్నారు. చిన్న పిల్లలను ఇబ్బందులు పెట్టే ముద్దాయిలపై శిక్షణ పడేలా పోలీసు శాఖ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇన్చార్జి డీస్పీ రాజా, చల్లపల్లి, అవనిగడ్డ సీఐలు కె.ఈశ్వరరావు, జి.యువ కుమార్, ఎస్బి సీఐ సత్య కిషోర్, ఘంటసాల, మోపిదేవి ఎస్ఐ వేమన చందన, పి.గౌతమ్ కుమార్, పోలీస్ సిబ్బంది, మహిళా పోలీసులు పాల్గొన్నారు.





# ఘనంగా ఎ.పి.టి.డి.సి. గోల్డెన్ జూబ్లీ వేడుకలు



**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా గోల్డెన్ జూబ్లీ వేడుకలను పురస్కరించుకొని బుధవారం స్థానిక బందర్ రోడ్డులోని పర్యాటకశాఖ డివిజనల్ కార్యాలయం వద్ద బైక్ ర్యాలీని ఏపీటిడి సి చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర పర్యాటక రంగాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలబెట్టడమే తమ లక్ష్యమని అన్నారు. గత 50 సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్ టూరిజం సాధించిన అభివృద్ధిని, వచ్చిన మార్పులను ఈ సందర్భంగా పునశ్చరణ చేసుకుంటున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పర్యాటక రంగాన్ని కొత్త పుంతలు తొక్కించేలా, ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. టెంపుల్ టూరిజం, ఎకో టూరిజం వంటి వివిధ విభాగాలపై దృష్టి సారించామని, కేంద్ర ప్రభుత్వ సహకారంతో సుమారు 500 కోట్ల రూపాయలతో టెంపుల్ టూరిజం అభివృద్ధి జరుగుతోందని చెప్పారు. ఇటీవల జరిగిన సమ్మిట్లలో 19వేల కోట్ల రూపాయల మేర అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు వెల్లడించారు. ఏపీటీడీసీ ఆధ్వర్యంలో ప్రస్తుతం 32 హోటళ్లు/రిసార్టులు, 60 యూనిట్లు ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ (ఓ&ఎం) కింద, మరికొన్ని పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్షిప్ (పిపిపి) పద్ధతిలో నడుస్తున్నాయని, మొత్తం 100కు పైగా హోటళ్లు, రిసార్టులు పర్యాటకులకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. భవాని ఐలాండ్, కోటిలింగాల వంటి ప్రాంతాలతో పాటు హౌస్ బోట్లు, ఫ్లోటింగ్ బోట్లు వంటి వినూత్న పద్ధతులను ప్రవేశపెడుతున్నట్లు చైర్మన్ డా. నూకసాని బాలాజీ తెలిపారు. బందర్ రోడ్ లోని పర్యాటకశాఖ డివిజన్ కార్యాలయం నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ పున్నమి ఘాట్ లోని భవాని ఐలాండ్ కు చేరుకుంది.

# ఏపీ చాంబర్స్‌తో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ అవగాహన ఒప్పందం



**విజయవాడ రూరల్, మేజర్ న్యూస్ :** రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్టీఐహెచ్), విజయవాడలో ఆంధ్రప్రదేశ్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ (ఏపీ చాంబర్స్), ఆర్టీఐహెచ్ మధ్య స్టార్టప్, ఎంఎస్ఎంఈల వ్యవ స్థను బలోపేతం చేయడానికి అవగాహన ఒప్పం దం కుదిరింది. ఈ కార్యక్రమానికి ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ హాజరయ్యారు. ఆర్టీఐ హెచ్ విజయవాడ సీఈఓ జి. కృష్ణన్, ఆర్టీఐహెచ్ సిబ్బంది, అలాగే ఏపీ చాంబర్స్ అధ్యక్షులు పొట్లూరి భాస్కరరావు, ఏపీ చాంబర్స్ సిబ్బంది సమక్షంలో ఎంఓయు పత్రాలు మార్పిడి చేయబడ్డాయి.

**సహకార అంశాలు :** ఈ ఒప్పందం ద్వారా ఇన్క్యుబేషన్, మెంటార్షిప్, మార్కెట్ యాక్సెస్, ఇన్వెస్టర్ యాక్సెస్, వనరుల భాగస్వామ్యం, అవగాహన కార్యక్రమాలు, అవుట్‌రీచ్, వెండర్ ఎంగేజ్‌మెంట్ వంటి అంశాలపై కలిసి పనిచేయనున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముఖ్యమంత్రి "ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త" దృష్టిని వివరించి, జిల్లాలో పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడంలో ఆర్టీఐహెచ్ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు.

### కొండపల్లి కళాకారుల అభివృద్ధికి రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌తో అవగాహన ఒప్పందం



రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్టీఐహెచ్), విజయవాడలో కొండపల్లి ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ సొసైటీతో కొండపల్లి కళాకారుల అభివృద్ధి కోసం అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ కార్యక్రమానికి డాక్టర్ జి. లక్ష్మీశ, ఐఏఎస్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఆర్టీఐహెచ్ విజయవాడ సీఈఓ జి. కృష్ణన్, ఆర్టీఐహెచ్ సిబ్బంది, కొండపల్లి ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ సొసైటీ అధ్యక్షులు ఉదయగిరి సూర్యప్రకాశ్, కమిటీ సభ్యులు ఎంఓయు పత్రాలను పరస్పరం మార్పిడి చేసుకున్నారు.

**సహకార అంశాలు :** ఈ ఒప్పందం ద్వారా కళాకారుల సమాజ అభివృద్ధి, నిరంతర హ్యాండ్‌హోల్డింగ్ సహాయం, సంప్రదాయ నైపుణ్యాల అభివృద్ధి, మెరుగుదల, ఉత్పత్తుల ఆవిష్కరణ & డిజైన్ అభివృద్ధి, బ్రాండింగ్ & ప్యాకేజింగ్, మార్కెట్ లింకేజీలు, నైపుణ్య శిక్షణ, సాంకేతిక & మౌలిక వసతుల మద్దతు వంటి అంశాలపై దృష్టి సారించనున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముఖ్యమంత్రి "ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త'' దృష్టిని వివరించి, కళాకార కుటుంబాలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలిపారు. ఈ భాగస్వామ్యం ద్వారా కొండపల్లి కళలకు ఆధునికతను జోడిస్తూ, సంప్రదాయ వారసత్వాన్ని కాపాడుతూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రోత్సహించనున్నారు..

# స్వర్ణాంధ్ర 2047 సాధనకు మరింత ఉత్సాహంగా పని చేద్దాం

**- ఎంపీని కలిసిన ఎ.పి.ఎస్.ఎమ్.ఎఫ్.సి డైరెక్టర్ డాక్టర్ హసీమ్ బేగ్ - 2026 క్యాలెండర్ ఆవిష్కరించిన ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)**





**విజయవాడ మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఈ ఏడాది మరింత ఉత్సాహంతో పనిచేసి స్వర్ణాంధ్ర 2047, వికసిత్ భారత్ 2047 సాధనకు కృషి చేయాలని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ హసీమ్ బేగ్ గురునానక్ కాలనీ లోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయంలో ఎంపీ కేశినేని శివనాథ్‌ను బుధవారం కలిశారు. ఈ సందర్భంగా డాక్టర్ హసీమ్ బేగ్ రూపొందించిన 2026 క్యాలెండర్‌ను ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి నాయకులు సుబ్బారావు, ఇర్ఫాన్, అబ్దుల్ హాజీమ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ వారీగా విస్తృత మై టీడీపీ యాప్ క్యాంపెయిన్



**ప్రతి కార్యకర్త చురుగ్గా పాల్గొనాలి**

**తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బొండా సిద్ధార్థ పిలుపు**

**విజయవాడ సెంట్రల్, మేజర్ న్యూస్ :** సెంట్రల్ నియోజకవర్గంలోని 61వ డివిజన్ శాంతినగర్, 58వ డివిజన్ పైపుల రోడ్డు ప్రాంతాల్లో ప్రభుత్వ విప్, బొండా ఉమామహేశ్వరరావు ఆదేశాల మేంకు పార్టీ మై టీడీపీయాప్ క్యాంపెయిన్ కార్యక్రమాలపై బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. డిజిటల్ వేదికల ద్వారా పార్టీ బలోపేతం, కార్యకర్తల చురుకుదనం, బూత్ స్థాయి సమన్వయం పెంపు ప్రధాన లక్ష్యంగా ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా బొండా సిద్ధార్థ మాట్లాడుతూ సెంట్రల్ నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌లో జరుగుతున్న మై టీడీపీయాప్ క్యాంపెయిన్‌లో కార్యకర్తలు మరింత చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు, యాప్‌ను కేవలం సాంకేతిక సాధనంగా కాకుండా పార్టీ శక్తిని ఏకీకృతం చేసే వేదికగా ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, పార్టీ సిద్ధాంతాలు, నాయకత్వ దిశా నిర్దేశాలను ప్రతి ఇంటికీ చేరేలా బూత్ స్థాయి నుంచి బలమైన ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ప్రతి కార్యకర్త తన పరిధిలో సభ్యత్వ నమోదు, కార్యక్రమాల అప్డేట్, ఫోటోలు వీడియోల అప్‌లోడ్ వంటి అంశాలను క్రమబద్ధంగా నిర్వహించాలని సూచించారు. ప్రతి బూత్ కమిటీ సమన్వయంతో పని చేస్తూ ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలవాలని, వారి సమస్యలను తెలుసు కొని వాటిని యాప్ ద్వారా నమోదు చేసి పరిష్కార దిశగా తీసుకెళ్లాలని తెలిపారు. పార్టీకి ప్రజల్లో మరింత ఆదరణ పెరగాలంటే క్రమశిక్షణ, సమన్వయం, సమర్థవంతమైన ప్రచారమే ప్రధాన ఆయుధమని స్పష్టం చేశారు. ప్రతి డివిజన్‌లో క్యాంపెయిన్ కార్యక్రమాలు లక్ష్యబద్ధంగా నిర్వహించడంతో పాటు యువత, మహిళలు, సీనియర్ కార్యకర్తలు సమిష్టిగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త బాధ్యతాయుతంగా వ్యవహరించి, నాయకత్వం ఇచ్చిన మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి డివిజన్‌లో సమగ్రంగా, సమన్వయంతో మై టీడీపీయాప్ క్యాంపెయిన్ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు మరింత చేరువ కావాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

# అద్దంకి నాంచారమ్మ అమ్మవారి గ్రామోత్సవం ప్రారంభం



**మోపిదేవి మేజర్ న్యూస్ :** కోరిన కోర్కెలు తీర్చే అమ్మ పెదప్రోలు అద్దంకి నాంచారమ్మ అమ్మవారి జాతర మహోత్సవంలో భాగంగా అమ్మవారి గ్రామోత్సవం బుధవారం ఘనంగా ప్రారంభమైంది. అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారిని గుడి నుండి బయటకు తీసి గ్రామోత్సవాన్ని ప్రారంభించారు. ఆనవాయితీలో భాగంగా ముందుగా యన్నం వారి కుటుంబీకులు పూజా కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారి గ్రామోత్సవాన్ని ప్రారంభించగా ఆలయ కమిటీ చైర్మన్ ఆకుల వెంకటరామయ్య, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కుర్రా గురుప్రసాద్, ఆలయ కమిటీ కార్యదర్శి కూరపాటి కోటేశ్వరరావు, పెదప్రోలు పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు యడ్లపల్లి లక్ష్మణరావు, పెదప్రోలు గ్రామ కాపు సంఘం అధ్యక్షులు యన్నం వేణు, పెదప్రోలు గ్రామ కాపు సంఘం నాయకులు యడ్ల శేషు, యడ్లపల్లి రాజా, యన్నం శ్రీనివాసరావు, యన్నం సాంబశివరావు, యన్నం రత్తయ్య, యన్నం వెంకటేశ్వరరావు(చంటి), యన్నం పవన్ సాయి కృష్ణ, యన్నం సుబ్బారావు, యన్నం నాగార్జున, యన్నం లక్ష్మయ్య, యన్నం వెంకన్న, యన్నం రత్నారావు, యన్నం నారాయణస్వామి, గౌరం సాంబశివరావు (పసి), గౌరం హర్ష వర్ధన్, దివి మోహనబాబు, బావిరెడ్డి వెంకటేశ్వర రావు, యన్నం ఉమేష్ ప్రసన్న కుమార్, యన్నం తేజ, యన్నం కృష్ణమోహన్, తోట వరప్రసాద్, కొక్కిలిగడ్డ శ్రీనివాసరావు, తాతా మురళిలతో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. 15 రోజుల పాటు అమ్మవారి గ్రామోత్సవం నిర్వహిం చుకొని మార్చి 4వ తేదీ రాత్రికి అమ్మవారి జాతర మహోత్సవం జరగనుంది.

ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ ఆకుల వెంకటరామయ్య మాట్లాడుతూ అద్దంకి నాంచారమ్మ అమ్మవారి జాతర మహోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. భక్తులు అమ్మవారిని దర్శించుకు నేందుకు క్యూలైన్లు ఏర్పాటు చేయడంతో పాటు వేసవి ఎండల నేపథ్యంలో తాగునీటి సదుపాయం కల్పించడం జరుగుతుందని భక్తులు ఆలయ కమిటీకి సహకరించి అమ్మవారి జాతర మహోత్సవాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## సిఎస్ఐ చర్చి అభివృద్ధికి కోగంటి రూ.లక్ష విరాళం



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ఆత్కూరు గ్రామంలో పరిశుద్ధ యోహాను సిఎస్ఐ దేవాలయము అభివృద్ధి పనులకు ప్రముఖ పారిశ్రామికవేత్త కోగంటి సత్యనారాయణ రూ. 1లక్షను విరాళముగా అందజేశారు. స్థానిక సిఎస్ఐ. చర్చి చుట్టూ ప్రహరిగోడ, అభివృద్ధి పనులు నిమిత్తము కోగంటి సత్యం లక్ష రూపాయల సహాయాన్ని ఇవ్వటం పట్ల సంగస్తులు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గతంలో స్థానిక ఆత్కూరు గ్రామ ప్రజలు, ప్రముఖ కోగంటి సత్యనారాయణ ను కలిసి వివరించగా ఆయన స్పందించారు. దీనికిగాను గ్రామపెద్దలు కోగంటి సత్యనారాయణ శాలువాతో సత్కరించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పినపాక మాజీ సర్పంచ్ గరికపాటి జైపాల్, పాస్టర్ మార్క పూడి కోటేశ్వరరావు, సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వరునికి జటాజూటం బహుకరణ



**మొవ్వ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కూచిపూడి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ గంగా బాలా త్రిపుర సుందరీ సమేతశ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం లోని రామలింగేశ్వరునికి అలంకారం కోసం విశ్రాంత ఉపాధ్యాయులు, దేవాలయంలో తరచుమహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు నిర్వహించే చింతలపాటి. రామకృష్ణ సావిత్రి దంప తులు (ఉయ్యూరు) ఇత్తడి జటాజూటం బహుకరించారు. సుమారు 40 వేలు విలువ చేసే జటాజూటంను గుంటూరు జిల్లా తెనాలిలో తయారు చేయించి దేవాలయం పాలకమండలి అధ్యక్షులు కావూరి భానుమూర్తి, ఉపాధ్యక్షులు పసుమర్తి. నారాయణమూర్తి, కార్యదర్శి భాగవతుల. బాలకృష్ణప్రసాద్, సంయుక్త కార్యదర్శి భాగవతుల. శరత్చంద్ర, కోశాధికారి జోశ్యుల నాగజగన్మోహనరావుల సూచనలతో అర్చకులు పెనుమూడి. పూర్ణ చంద్రశే ఖర్ శర్మ, పెనుమూడి సతీష్ కుమార్ శర్మలకు భక్తుల సమక్షంలో అందించారు.

## సిడ్నీ పాఠశాలలో ఘనంగా 3వ వార్షికోత్సవ వేడుకలు



**గన్నవరం (ఉంగుటూరు), ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్ :** ఉంగుటూరు మండలంలోని పెద్ద అవుటపల్లి గ్రామంలో గల సిడ్నీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 3వ వార్షిక దినోత్సవ వేడుకలు పాఠశాల మైదానంలో చాలా ఆనందకరమైన వాతావరణంలో ఘనంగా జరుగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉంగుటూరు మండలం ఏంఈఓ జె. సాంబశివరావు హాజరయ్యారు. అనంతరం ఇతివృత్త ఆధారిత నృత్యాలు, సంస్కృతిక కార్యక్రమాలు అద్భుతంగా ప్రదర్శించబడ్డాయి. పాఠశాల క్యాబినెట్ సభ్యులు పాఠశాల వార్షిక నివేదికను సమర్పించారు. ఇది పిల్లల నైపుణ్యాభివృద్ధికి సరైన ఉదాహరణ. అన్ని నృత్యాలు చాలా రంగురంగులగా, ఆనందంగా విభిన్న ఇతివృత్తాలు, సంప్రదాయాలను వర్ణించేలా ఉన్నాయని సాంబశివరావు ప్రశాంసించారు. ఆట, పాటలలో విజేతలకు అనేక బహుమతులు అందజేశారు. ముఖ్య అతిథి పిల్లలకు ఉత్తమ విద్యార్థి అవార్డు, మంచి ప్రవర్తన అవార్డు వంటి అనేక నగదు బహుమతులు కూడా అందచేసారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, పిల్లలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

19 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
**ఎన్.వెంకట్,** ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999